www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం 1, జూన్ 2024 పేజీలు : 4



# శీనన్న ఎన్నికలప్పుడే వచ్చే టైపు కాదు..

- పాలేరు నా సొంతిల్లు.... చక్కబెట్టుకునే బాధ్యత నాది
- మూడేళ్లలోపే అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ఏడాదిలోపు రోడ్లు, డ్రైనేజీలు పూర్తిచేయిస్తా
- తాగునీరు సాగునీరుకి ఇబ్బందులు రానివ్వను
- తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో..

ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లకోసం వచ్చే టైపు మీ శీనన్న కాదు... ఇప్పుడు ఎన్నికలు లేవు ఓట్లు అడగాల్సిన అవసరం లేదు. మీ ఆశీస్సులు దీవెనలతో ఇక్కడి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిని అయిన నేను మీ సమస్యలెంటో నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కారించేందుకు వచ్చాను. మీరు నాకిప్పుడు ప్రతి వినతిని పరిశీలించి.. వాటిన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కారింపజేసేందుకు కృషిచేస్తానని రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి ఎర్రగడ్డ గోపాలపురం తిమ్మక్కపేట తాళ్లచెర్వు, బీరోలు ఏలువారి గూడెం, బంధంపల్లి బచ్చోడుతండా సోలిపురం రాజారాం పైనంపల్లి జూపెడ కాకరవాయి సుద్దవాగుతండా ముజాహిద్ పురం, ఏనుకుంట తండా మంగళిబండతండా రఘునాథపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి ఇళ్లు, రేషన్ కార్డు, పెన్షన్లు, రోడ్లు, కరెంటు, డ్రైనేజీలు తదితర సమస్యల పై ఇచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /అక్షరం న్యూస్



# కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్


నాగర్ కర్నూల్ (అక్షరం న్యూస్ ): ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచించారు. నెలికొండ మార్కెట్ యార్డు లో జూన్ 4న చేపట్టనున్న నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల

మిగతా2 లో..

# కదిలిన అధికార యంత్రాంగం

- అక్షరం కథనానికి స్పందన..
- విత్తనాలు.. బ్లాక్ మార్కెట్‌కు తరలింపు
- ఎవరైనా విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల
- రైతులకు విత్తనాలు అందలేదని ఫిర్యాదుపై జెడి సమగ్రంగా విచారణ

2లో..


అక్షరం
31 May 2024 - Page 2
epaper.aksharamtelugudaily.com
తల్లాడలో పిల్లిపెసర విత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న సొసైటీ సిబ్బంది


అక్షరం
తల్లాడలో పిల్లిపెసర విత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న సొసైటీ సిబ్బంది



# అందుబాటులో పత్తి విత్తనాలు ప్యాకెట్లు..

- విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు..
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల

ఖమ్మం/ తల్లాడ అక్షరంన్యూస్): ఖమ్మం జిల్లాలో పత్తి సాగు కోసం 5.60 లక్షల పత్తి విత్తనాలు తేప్పించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 4.50 లక్షల పత్తి విత్తనాలు ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని అదనంగా 1.60 లక్షల ప్యాకెట్ల సిద్ధం చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకే రకమైన కంపెనీ విత్తనాల కోసం పోటీ పడవద్దని అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు వినియోగించుకోవాలని. విత్తనాలను ఎక్కడపడితే అక్కడ కాకుండా

మిగతా2 లో..



# కులాల పునాదుల మీద రాజకీయాలు నిలబడవు

**- అభివృద్ధి, ప్రజా సంక్షేమం తోనే దుద్దిళ్ళ కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తున్నారు.**
**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు.**



**పెద్దపల్లి/ కమాన్పూర్/ మే31/ అక్షరం న్యూస్:** కులాల పునాదుల మీద రాజకీయాలు నిలబడవని, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైనాల రాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి విస్తీర్ణ పనుల్లో భాగంగానే అడ్డుగా ఉన్న కట్టడాలను తొలిగించారని, అభివృద్ధిలో భాగంగానే ఈ ప్రక్రియ జరిగిందని, ఇందులో వేరే ఉద్దేశ్యం ఎంత మాత్రం లేదన్నారు.
రాజకీయ లబ్ది కోసమే కమాన్పూర్ జడ్పిటిసి, జడ్పి చైర్మెన్ పుట్ట మధు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కులం కన్నా గుణం గొప్పది, హింస కన్నా అభివృద్ధి గొప్పదని, ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న మా నాయకుడు శ్రీధర్ బాబుని విమర్శిస్తే మంథని ప్రజలు నిన్ను చూసి నవ్వుకుంటారని, దుద్దిళ్ళ కుటుంబం ఈ ప్రాంత అభివృద్ధి కోసమే ప్రాణ త్యాగం చేసిందని, సాటి మనిషిని మనిషిలా చూడలేని నీవు కులాల పేరుతో రాజకీయాలు చేయడం మానేయాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్, కొంతం శ్రీనివాస్, బూస తిరుపతిలతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలను గుర్తించండి

**- నిబంధనలు విరుద్ధంగా యూనిఫామ్, స్టేషనరీ పుస్తకాలు విక్రయాలు నిర్వహిస్తే దాడులు చేస్తాం... ఏఐఎస్ఎఫ్**
**- ఫీజులు నియంత్రణ ఏది...**
**- ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి...**



**ఖమ్మం/ తల్లాడ మే 31 (అక్షరంన్యూస్):** గుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలను అడ్మిషన్ ముసుగులో ఫీజులు మూత మోగిస్తున్నాయని గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆయా ఆయా పాఠశాలను సీజ్ చేయాలని ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా, ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకుండానే అడ్మిషన్ చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారే తప్ప గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆ పాఠశాలలో పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను సంతలో సరుగ్గా మార్చేశాయి.. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా తలపిస్తు.మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఆయా ఆయా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు దందా కీ పురికలుపుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు 25% ఫీజు రాయితీ ఇవ్వాలని నిబంధనలు ఉన్న ఆ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ జిల్లాలో ఇంటర్నేషనల్ స్కూల్ పేర్లతో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, లుకు లక్ష పది ,లక్ష ఇరవై వేలు అంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఫీజుల మోత మోగిస్తున్నాయన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించాలని తల్లిదండ్రుల ఆశను ఆశరాగా మలుచుకున్న. కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు దోపిడీకి పురి కలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ జిల్లాలో ఇంటర్నేషనల్ స్కూల్స్ పేర్లతో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజులు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ,మధు శివ ,అయ్యప్ప, నరేష్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

లెక్కింపును పురస్కరించుకుని కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 2వ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు ఎలా చేయాలి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ఎలా చేపట్టాలి అనే అంశాలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా శిక్షణ అందించారు. పలువురు కౌంటింగ్ సిబ్బంది వ్యక్తపరిచిన సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... నాగర్ కర్నూలు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం 6 గంటలకు కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకోవాలని, రాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఆ జాబితాను అనుసరిస్తూ వారికి ఆయా నియోజకవర్గాల వారీగా టేబుళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు కోసం నాగర్ కర్నూలు, అచ్చంపేట గద్వాల వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు, కల్వకుర్తి, కొల్లాపూర్, అల్లంపూర్ నియోజకవర్గాలకు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు ప్రత్యేకంగా 14 టేబుల్ లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సిబ్బంది అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా సమయం వృధా చేయకూడదని, అదే సమయంలో పొరపాట్లకు ఆస్కారం ఉండకుండా పూర్తి అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం ల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్రతి రౌండ్ కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యధాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన ప్రతి ఒక్కరూ వారివారి విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, అనుమానాలకు, గందరగోళాన్ని తావిచ్చేలా వ్యవహరించకూడదని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే సహాయ రిటర్నింగ్ అధికారులను సంప్రదించి వారి దృష్టికి తేవాలని అన్నారు. ముఖ్యంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ సెంటర్ లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయని, సిబ్బందికి అల్పాహారం, భోజనాల కోసం కూడా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. మైక్రోఒక్సవర్లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు.ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో శిక్షణ నోడల్ అధికారి డిప్యూటీ సీఎం గోపాల్ నాయక్ ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## కదిలిన అధికార యంత్రాంగం



ఖమ్మం/తల్లాడ మే 31 (అక్షరంన్యూస్): పిల్లి పెసర విత్తనాలను బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తున్న సొసైటీ సిబ్బంది అనే కథనం అక్షరం దినపత్రికలో ప్రచురణ కావడంతో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులువిచారణ చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందించే పిల్లి పెసలు జిలుగులు జనుములు పచ్చిరొట్ట విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి రైతుకు అందే విధంగా కృషి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల కోరారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. గత రెండు రోజుల క్రితం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమంలో రైతులకు విత్తనాలు అందలేదని ఫిర్యాదు పై జెడి సమగ్రంగా విచారణ చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వ్యవసాయ రైతులందరికీ పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సహకార సంఘాల ద్వారా పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసేందుకు అన్ని సహకార సంఘాలకు విత్తనాలను సరఫరా చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రైతుకు తమ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు ఆన్లైన్ చేసి సహకార సంఘాల ఆధ్వర్యంలో విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా విత్తనాలను బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆన్లైన్ చేసిన ప్రతి రైతుకు విత్తనాలు అందించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ ధరలకే విత్తనాలను అమ్మాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్ పాషా సందీప్, వ్యవసాయ శాఖ ఏడిఏ యు. నరసరావు, ఏవో ఎండి. తాజుద్దీన్ సహకార సంఘంఏఈఓ లు, సీఈవో సిబ్బంది. పాల్గొన్నారు.

## శీనన్న ఎన్నికలప్పుడే వచ్చే టైపు కాదు..



(మొదటి పేజీ తరువాయి)

పాలేరు నా సొంతిల్లు... చక్కబెట్టుకునే బాధ్యత నాదే.... మీ ఇంటి పెద్దకొడుకుగా నన్ను భావించి... అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి మంత్రిగా నాకు అవకాశం కలిగేలా సహకరించిన మీ రుణం తప్పకుండా తీర్చుకుంటా.రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్లలో ప్రతీ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఆ ఇంటి మంత్రిని నేనే కాబట్టి పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ మూడేళ్లలోపే ఇల్లు దక్కేలా చూస్తానని మీకు హామీ ఇస్తున్నా. అదేవిధంగా ఏడాదిలోపే నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలు పూర్తిచేయిస్తా... తాగునీరు, సాగునీరుకి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాను. విద్యా, వైద్యం, ఆరోగ్యం ఇలా ఏ రకమైన సమస్య వచ్చినా తీర్చే బాధ్యత నాదంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో పత్తి విత్తనాలు ప్యాకెట్లు..

(మొదటి పేజీ తరువాయి)

లైసెన్సులు కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తీసుకొని పంట దిగుబడి చేతికి వచ్చేవరకు భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. రైతులకు విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా పీడీ యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందని నిత్యం టాక్స్ ఫోర్స్ తదితర బృందాలతో మెగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రార్ సందీప్ ఫాషా ఏ డిఏ యు. నరసింహారావు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్, ఏఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌కు సన్మానం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మే31/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం కేటి దొడ్డి మండల పోలీస్ స్టేషన్ బదిలీ గా వెళ్ళుతున్న కానిస్టేబుల్ యం శ్రీనివాస్ ను అయిజ పోలీస్ స్టేషన్లో అయిజ ఎస్సై విజయ భాస్కర్ చేతుల మీదుగా శాలువా వేసి సన్మానం అనంతరం స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ భాస్కర్ మాట్లాడుతూ కానిస్టేబుల్ శ్రీనివాస్ అయిజ మండల పరిధిలోని శాంతి భద్రత విషయంలో తన వంతుగా మంచిగా పని చేశారని ప్రజల మన్ననలు పొందారని ఇలాగే అయిజ పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్క పోలీస్ శాంతి భద్రత విషయంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాలు చారి,జయన్న,కానిస్టేబుల్ వైకుంఠం,హర్షవర్ధన్,కె రవి,కె నరేష్,ఎస్ గోవింద్,స్వాములు,పాల్గొన్నారు

## సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీ



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మే31/అక్షరం న్యూస్:** మండలం పరిధిలో అయిజ పట్టణంలోని సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు పత్తి మిరప కంది ఆముదం వంటి విత్తనాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో సీడ్స్ దుకాణాల్లో బ్రాండెడ్ విత్తనాలను అమ్మకాలు చేయాలని టాస్క్ ఫోర్స్ అధికారులు దుకాణాల యజమానులను ఆదేశిస్తున్నారు. రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ తాలూకా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు నాగేశ్వరరావు హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని యజమానులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో శంకర్ లాల్, హెడ్ కానిస్టేబుల్ అమర్నాథ్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మే 31:** ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని కురుపులకు సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్ద మెయిన్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి చైర్మన్ సూచించారు.



# ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి..

**- సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఖమ్మం ఏసిపి కి వినతి...**



**ఖమ్మం /తల్లాడ మే 31 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలో ప్రైవేట్ చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు మరియు వెహికిల్ ఫైనాన్స్ కంపెనీల వారు, వారు యిచ్చిన అప్పులను రికవరీ చేసుకొనుటకు రికవరీ బాయ్స్‌తో లోన్లు తీసుకున్న వారిపై దౌర్జాన్యాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారన్నీ సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో నగర ఎ.సి.పి రమణమూర్తి ని పార్టీ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. నగరంలో ఫైనాన్స్ కంపెనీలు, వారి ప్రతినిధులు చేస్తున్న దౌర్జన్యం ఆగడాల విషయాల పైన చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ ఫైనాన్స్, చిట్ ఫండ్స్ వారు, వెహికిల్ ఫైనాన్స్ వారు తామిచ్చిన అప్పులను లీగల్‌గా వసూలు చేసుకుంటే ఎవరికీ ఇబ్బంది వుండదు. కానీ అలా కాకుండా బెదిరింపుల ద్వారా వసూలు చేయాలని ఫైనాన్స్ కంపెనీలు రికవరీ బాయ్స్‌ను వారి ఇళ్ళ మీదకు పంపి గలాటా చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కొన్ని సంఘటనలు కూడా తమ దృష్టికి వచ్చాయన్నారు. అదేవిధంగా ఈ మధ్య కాలంలో రాజస్థాన్‌కు చెందిన ఒక కార్మికుడు ప్రైవేట్ వెహికిల్ ఫైనాన్స్ వద్ద వెహికిల్ కోసం ఫైనాన్స్ తీసుకుని కట్టలేకపోతే రికవరీ కోసం అతని వెంటపడి తరుముతూ పోతున్న సందర్భంలో అతను కాల్వలో పడి మరణించాడని గుర్తు చేశారు. ఇలాంటి ఆగడాలు ప్రైవేట్ చిట్స్, ఫైనాన్స్, వెహికిల్ ఫైనాన్స్ వారి ద్వారా జరగకుండా చూడాలని వారన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు ఇలానే కొనసాగితే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఏ. జబ్బార్, ఎస్. నవీన్ రెడ్డి, నాయకులు మీరా సాహెబ్, మండల కార్యదర్శులు భూక్య శ్రీనివాస్, బోడపట్ల సుదర్శన్, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే

# కాంగ్రెస్ నాయకులపై నిందలు



**- కులగొట్టే సాంస్కృతి మాది కాదు బిఆర్ఎస్ నాయకులదే**

**- గత పదేళ్లలో అక్రమాలు అరాచకాలు చేసింది మీరే**

**- మాది సర్పంచ్ తీగల సమ్మయ్య**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 31 అక్షరం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులపై నిందలు వేస్తున్నారని మంథనిలో గత పది సంవత్సరాల్లో అక్రమాలు, అరచకాలు చేసింది బీఆర్ఎస్ పార్టీ నాయకులేనని మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య అన్నారు. శుక్రవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి పునరావాస గ్రామమైన నాగేపల్లి లో ప్రెస్ మీట్ పెట్టేముందు నిజానిజాలు తెలుసుకోని మాట్లాడాలనీ, పూదారి సత్యనారాయణననే జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కీ నాయకుడనే విధంగా తన వ్యవహార శైలీ ఉందని వాఖ్యనించారు. రోడ్డు విస్తరణలో ఆక్రమిత నిర్మాణాలను కూల్చిన అసలు విషయాన్ని దాటవేస్తూ కాంగ్రెస్ పార్టీ నిందించడం సరికాదన్నారు. పునరావాసమైన నాగేపల్లి గ్రామంలో రోడ్డునీ ఆనుకొని మిగిలి ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించి చేసిన దుకాణాల నిర్మాణాలను రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్%ఢ%బీ అధికారులు కూల్చివేశారన్నారు. ఈ విషయాన్ని రాద్ధాంతం చేస్తూ రాజకీయంగా వాడుకుని ప్రజలను తప్పుదోవ పట్టించాలనే ధోరణిని మాని, కూల్చిన దుకాణ సముదాయాల భూమి హక్కు పత్రాలు ఉంటే చూపించాలని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో ఎంతో రద్దీగా ఉండి నాగపల్లి గ్రామంలో కనీసం ప్రధాన రహదారి డ్రైనేజీ పనులు చేయకుండా, అభివృద్ధిని ఆటంకపరచారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికైన అనతికాలంలోనే అభివృద్ధికి శ్రీకారం చుట్టి రోడ్డు విస్తరణతో పాటు డ్రైనేజీ పనులను చేపట్టారన్నారు. అభివృద్ధిని ఓర్వలేక అపనిందలతో రాజకీయా పబ్బం గడుపుకునే తీరును ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. అడ్డగోలు ఇసుక రవాణా కు ఊతమిచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని, ఆ ఇసుక రవాణాలో ఎంతోమంది ప్రాణాలు పోయి, విగత జీవులుగా మారిన అక్రమ ధనార్జనకు అలవాటు పడి అడ్డగోలుగా అక్రమంగా ఇసుక రవాణా కు వత్తాసు పలికరన్నారనీ డిసిసి ఉపాధ్యక్షుడు చంద్రయ్య విరుచుకుపడ్డారు. బీసీ నాయకుడినని చెప్పుకుంటున్న పుట్ట మధు గత ఎన్నికల్లో ఓడిపోయినప్పుడైన ప్రజలు ఎవరి నాయకత్వం బలపరిచారో అర్థం చేసుకుంటారని భావించిన అతని ధోరణిలో ఎంతసేపు మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబు పేర్లతో రాజకీయం చేయడం తప్పితే మరో ధ్యాస లేదని మంథని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ ఏద్దేవ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులపై దుచ్చెర్యలు మానుకోవాలని లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట చంద్రయ్య, మంథని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్ల రామ్మూర్తి, కొరకుప్పల తులసిరామ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు సట్ల రాజ్ కుమార్,పందుల సోమశంకర్, తీగల కనకయ్య, తీగల సది , దేవ రామస్వామి, మట్ట రాజ్ కుమార్,కొట్టే సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి..

**-విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి... లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మే 31:** జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని, విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతు, గిరిజన ఉద్యోగులను కారణం లేకుండా విధుల నుండి తొలగిస్తున్న, జిల్లా విద్యాశాఖ, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును వెంటనే సస్పెండ్ చేసి విధుల నుండి తొలగించిన గిరిజన ఉద్యోగులను వెంటనే తిరిగి విధులలోకి తీసుకోవాలని జిల్లాలో విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందే విధంగా విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అది పెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో అత్యధిక ఉద్యోగులు గిరిజనులు ఉన్నందున అగ్రకులానికి చెందిన డీఈవో నిమ్న జాతికి చెందిన గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతూ వారిని మానసికంగా వేధిస్తూ నోటికి వచ్చినట్టు దురుసుగా మాట్లాడుతూ గిరిజన ఉద్యోగులను విధుల నుండి తొలగించిన విషయంపై గత కొన్ని రోజుల నుండి ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన కూడా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని, గిరిజన జిల్లాలో విద్యాభివృద్ధి లేకుండా ఉన్నత విద్య కోసం ఇక్కడ ఉన్న గిరిజన ప్రజలు పక్క జిల్లా అయిన ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ ఈ గిరిజన జిల్లాలో మాత్రం పాఠశాలలలో, కళాశాలలో వేల లో, లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్న కూడా ఫలితాలు ఉన్నత స్థాయిలో రావడం లేదు. ఇక్కడ ఉన్న డీఈవో మాత్రం అధిక ఫీజుల విషయంలో నియంత్రణ చేయకపోవడం గాక ప్రైవేటు పాఠశాల, కళాశాల యాజమాన్యం ఇచ్చే ఎంగిలి మెతుకులకు ఆశపడి జిల్లాలో విద్యా వ్యవస్థను, విద్యాశాఖను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ప్రజలు తమ పిల్లల భవిష్యత్తు బాగుపడాలని కష్టపడి వేలు, లక్షలు రూపాయలు ప్రైవేటు పాఠశాల, కళాశాలలకు ఫీజులు చెల్లిస్తే ఫలితాలు అంతంత మాత్రమే వస్తున్నాయి. అదేవిధంగా విద్యాశాఖ జిల్లా కార్యాలయంలో గత 2017 సంవత్సరం నుండి ఔట్సోర్సింగ్ విధానంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ధరంసోత్ పార్వతి అనే గిరిజన మహిళ ఉద్యోగిని డిఇఓ రామారావు మానసికంగా వేధించడం వలన ఆమె స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని, ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని కక్ష సాధింపు చర్యగా ఆమెను ఈ విద్యా సంవత్సరానికి ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్టు చెప్పి విధులకు రావద్దని హుకుం జారీ చేశారు. 2023 వ సంవత్సరంలో గూడూరు బ్రాహ్మణపల్లి కేజీబీవీ బాలికల విద్యాలయంలో అకౌంటెంట్గా పని చేస్తున్న గుగులోతు నీలా తన యొక్క ఎటువంటి తప్పు లేకున్నా కూడా ఒక గిరిజన మహిళ ఉద్యోగి అని నెపంతో ఏకంగా టర్మినేషన్ చేయడం జరిగిందని,అదేవిధంగా గత సంవత్సరంలో గూడూరు మండలంలో ఐదుగురు గిరిజన ఉద్యోగులను విధుల నుండి తొలగించడం జరిగింది. ఉద్యోగులు ఎవరైనా చిన్నచిన్న తప్పులు చేసి ఉంటే మేమో రూపంలో కానీ నోటీసు రూపంలో గానీ మందలించడం కాకుండా ఎటువంటి నోటీసులు లేకుండా గిరిజన ఉద్యోగులు అంటేనే విధుల నుండి తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.గత సంవత్సరంలో ఇదే లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ విషయంలో కానీ పర్మిషన్ లేని పాఠశాలల విషయంలో కానీ పర్మిట్లు లేని వాహనాల విషయంలో కానీ చాలాసార్లు విన్నవించిన చర్యలు తీసుకోకుండా, మహబూబాబాద్ గిరిజన జిల్లాలో విద్యాభివృద్ధి జరగకుండా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడు. బీఈడీ పట్టా లేని డీఈవో హెడ్మాస్టర్ లను ఉపాధ్యాయులను పిల్లలను ఏ విధంగా కోఆర్డినేషన్ చేయగలుగుతాడు అని దుయ్యబట్టారు. ఇలాంటి అర్హత లేని మరియు విధులు సక్రమంగా నిర్వహించకుండా అవినీతి, అక్రమాలకు పాల్పడుతు గిరిజనుల పట్ల జాతి వివక్ష చూపుతున్న డిఈఓ రామారావును వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

లేనియెడల మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి అన్ని గిరిజన, ఎస్సీ, బీసీ, మైనారిటీ కుల సంఘాలను మరియు విద్యార్థి సంఘాలను కలుపుకొని వచ్చేనెల జూన్ 10న కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమం చేపడతామని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ తరపున జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. వినతిపత్ర సమర్పించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షుడు ధారావత్ రమేష్ నాయక్, టౌన్ అధ్యక్షుడు హతిరాం నాయక్, టౌన్ నాయకులు రాము నాయక్ బాధితురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవ ర్యాలీ..





**- ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో పొగాకు ఉత్పత్తులు ను వాడకమును నివారిస్తామని ప్రతిజ్ఞ...**

**ఖమ్మం/తల్లాడ మే 31 (అక్షరంన్యూస్):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు పొగాకు వాడటం వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించారు. పొగాకు ఉత్పత్తులు అయినా సిగరెట్లు, బీడీలు ,చుట్టలు తాగటం వల్ల తాగిన వారితోపాటు వారి పక్కనున్న వారికి కూడా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది. ముఖ్యంగా ఈ పొగాకు పొగతాగటం వల్ల ఉపరితిత్తులు క్యాన్సరు ,గొంతు క్యాన్సరు, రక్తాపోటు ,రక్తనాళాలు మూసుకుపోవటం ,ఆకలి లేకపోవటం మరియు క్షయ వ్యాధి, నిమోనియా వ్యాధి రావడం జరుగుతుంది. అదేవిధంగా ఈ పొగాకు పదార్ధాలు అయినా పాన్ మసాలా గుట్కా మొదలైనవి వాడటం వల్ల జీర్ణాశయ క్యాన్సర్, పేగుల క్యాన్సరు , ప్రేగులలో అల్సర్లు రావడం తోపాటు ఆకలి లేకపోవడం మొదలైన అనర్థాలు జరుగుతాయి కాబట్టి ప్రజలందరూ ఈ విషయాలను ఈ విషయాలను గమనించి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటూ తమ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మరియు ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో జీవితంలో పొగాకు ఉత్పత్తులను వాడకమను నివారిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లు ,ఎం.ఎల్ హెచ్పీలు,ఏఎన్ఎంలు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన అధికారులు



**జఫర్ గడ్, మే31, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం పోలీస్, వ్యవసాయ,రెవెన్యూ అధికారులతో కలిసి ఏసీపి, తహసీల్దార్ ఆంజినేయులు, ఎస్సై రవి యాదవ్ తనిఖీలు నిర్వహించి,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు నష్ట పోకుండా నకిలీ విత్తనాల బారిన పడకుండా ఫర్టిలైజర్ డీలర్లు సహకరించాలన్నారు. అమ్మకాలకు సంబంధించిన బిల్లులు రైతులకు ఇవ్వాలని, ఎంఆర్పి రేటు కంటే ఎక్కువగా అమ్మకూడదని ప్రతి షాపులో స్టాక్ రిజిష్టర్,విత్తనాలు కొన్న వారి వివరాలు,లేబులు లేకుండా అమ్మకుడాదని సూచించారు.అనంతరం మీసేవ కేంద్రాలను తహసీల్దార్ ఆంజినేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మీసేవ కేంద్రాల్లో వినియోగ దారుల నుండి ఉన్న దానికంటే ఎక్కువగా డబ్బులు ఏమైనా తీసుకుంటున్నారా లేదా వినియోగదారునికి అన్ని వసతులు అందుతున్నాయా లేదా అనే దానిని స్వయంగా మీ సేవ కేంద్రాల వద్దకు వెళ్లి పరిశీలించారు.వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా నడుచుకోవాలని,ఆన్లైన్ సమస్యలు లేదా ఇంకా ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే తనను సంప్రదించాలని మీ సేవ సెంటర్ నిర్వాహకులకు సూచించారు.మీ సేవ కేంద్రాలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు శిరీష, ప్రశాంత్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు**



**హనుమకొండ/ భీమదేవరపల్లి/మే 31(అక్షరం న్యూస్):**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎండి. అఫ్జల్ పాషా హెచ్చరించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శుక్రవారం పలు విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేని విత్తనాలు, ప్రభుత్వ నిషేధిత రసాయన మందుల అమ్మకాలు జరిపితే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. దుకాణాల్లో విత్తన ప్యాకెట్లు, ఎరువుల నిలువలు, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. దుకాణం ఎదుట స్టాక్, ధరలు, విత్తనాల వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అమ్మకాలు రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలన్నారు. విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ, ఏఎస్ఐ సంపత్, ఏ ఈ ఓ నాగరాజు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణను జయప్రదం చేయండి...

**- కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మే 31:** జెండా ఆవిష్కరణ జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురూప అంజయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి, శాసనసభ్యులు వైద్యులు మురళి నాయక్ ఆదేశానుసారంగా రేపు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరగనిదని దీనికి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.